# సుశీల కథలు

# మిత్రమండలి

## జీవియస్

కూత వెట్టి పొగలు చిమ్ముకుంటూ లయబద్ధంగా సాగింది రైలు సికిందరాబాద్ స్టేషన్ నుంచి. మా యిద్దరి గుండెల్లో ఏదో తెలియని ఉత్సాహం ఉరకలెత్తుతోంది. మావారు ''పదండి ముందుకు పదండి ముందుకు''అని శ్రీశ్రీ గీతాన్ని ఆలపిస్తున్నారు. నేనూ మనసాగ బట్టుకో లేకపోయాను. ''ఏ దేశమేగినా ఎందుకాలిడినా...''అన్న రాయప్రోలు గీతాన్ని అందుకున్నాను. మేమిద్దరమూ రెక్కలు కట్టుకొని వరంగల్ వైపు ఎగిరిపోతున్న కపోతాల జంటగా భావించుకుంటున్నాం.

''నీవెక్కడ అడుగు పెడితే అక్కడ జంటనగరాల అంటుతొక్కిన కాపురం తలయెత్తేటట్లుంది''కిటికీలోంచి వస్తున్న చిరుగాలికి స్పందిస్తూ మావారు నామీద చిరువ్యాఖ్య విసిరారు.

''మీరేదో కొత్త నాటకానికి నాంది పలుకుతున్నట్లుంది''అన్నాను.

''ఇది నాటకం కాదు నిజమే...నీవు మావూళ్లో అడుగుపెట్టావు. మాది జంట గ్రామాల పంచాయితీ. నీవు హైదరాబాదుకు వచ్చావు. అది జంట నగరాల ఒంటిమిట్ట రాజధాని. ఇప్పుడు ఓరుగల్లు వస్తున్నావు. అదీ జంట నగరాల ఆంధ్ర మహానగరమే...అనుమకొండ, ఓరుగల్లులు ఆంధ్రుల ఉజ్జ్వల చరిత్రను వేయిస్తంభాల గుడిగా నిలిపిన చారిత్రక పుణ్యనగర ద్వయం.''

''అయితే మన కథ మూడు జంట నగరాల ముచ్చటైన గాథ కాబోతున్నదన్నమాట!''

'' ఎ టేల్ ఆఫ్ త్రీ ట్విన్ సిటీస్'' మావారి కన్నుల్లో ఏవో మెరుపులు మెరిసినట్లయింది. ఏదో లోకంలోకి చూపులు పోతున్నాయి.

''తెలుగు లెక్చరర్లకు ఆవేశం వస్తే ఇంగ్లీషులో మాట్లాడతారటగా'' ఒక ఛలోక్తి విసిరాను ఆయన్ను మరలా ఈలోకంలోకి తెద్దామని.

ఆయన నావైపు చిలిపిగా చూచి నవ్వారు.

''మరో విశేషం కూడా గమనించు. తెలుగువారికి ఆవేశం వస్తే ఇంగ్లీషులో మాట్లాడతారు; పూనకం వస్తే ఇంగ్లీషులో తిట్టుకవిత్వం అశువుగా దొర్లిస్తారు''.

''మీ లాంటి విశ్వనాథ శిష్యులకు నన్నయ తిక్కనలు ఆవేశిస్తారుగాని, ఇంగ్లీషు కవులు పూనకం తెప్పించరు కదా! నేను అందులో అదృష్టవంతురాలినే అని అనుకుంటున్నాను.'' మావారికి కొసకంటి చూపుతో కొరడా చురుకందించాను.


''వరంగల్లు పోయిన తరువాత నీకు రుద్రమదేవి పూనకం రాకుండా ఉంటే నే నదృష్టవంతుణ్ణి.'' అని మావారు తిరిగి వడ్డించారు.

''ఒక ఆడది రాజ్యం చేసిన వీరగడ్డను పోతున్నానంటే నాకెంతో ఉత్సాహంగా ఉంది''.. నాకు నిజంగా కళ్లల్లో నీళ్లు తిరిగాయి.

దేశభక్తి కవిత్వమంటే దేహమంతా పులకించే మావారికి నామాట తీగను కదిపింది. ఆయన స్మృతిలో కాకతీయ సామ్రాజ్య చరిత్రంతా డొంకలా కదిలింది. ''రాజ్యాలేలటంలో కూడా స్త్రీ పురుషులు సమానంగా రాణించగలరన్న సత్యాన్ని చరిత్రలో చాటి చెప్పి చరితార్థమైన ఆంధ్రనగరం ఓరుగల్లు'' అని మొదలు పెట్టారు.

''అయితే మీతో పాటు నేనూ పోటీపడాలన్నమాట వరంగల్లులో'' నేను కనుబొరేస్తూ మావారిని రెట్టించాను.

మావారు బుడగ పగిలినట్లు నవ్వారు. నామాటకు



నొచ్చుకుంటారేమో ననుకున్నాను. ఆయన ముఖంలో కొన్ని ఎర్రజీరలు కనపడ్డా నవ్వు తెల్లగానే ఉంది. అంచెలంచెలుగా నవ్వుతూ మేళవిస్తూ ఇలా అన్నారు:

''పుత్రాదిచ్ఛేత్ పరాజయం''అని ఉంది; ''శిష్యా దిచ్ఛేత్ పరాజయమ్''అనీ ఉంది. ఇకముందు నీవు ''భార్యా దిచ్ఛేత్ పరాజయమ్''అనీ సామెత సృష్టించి నాకు గౌరవం కలిగిద్దువు గాని.''

''అటువంటిది నిజంగా జరిగితే మీరు గౌరవంగా స్వీకరిస్తారా?'' అని మావారి చెయ్యిమీద చెయ్యివేసి మెత్తగా నొత్తుతూ అన్నాను.

''ఈసామెతల్లో ఏది జరిగినా ఓడిపోయిన వారికి గెలిచినవారికంటె ఎక్కువ గౌరవం కలుగుతుందని మన సంస్కృతి చెపుతోంది''అన్నారు మావారు.

బాంబు పేలుతుందేమోనని నేను భయపడ్డాను. కాని, మావారు దాన్ని పన్నీరుగా మార్చి నామీదే చిలకరించారు.

''వరంగల్లులో నేనెలా మసలు కోవాలి?'' నేను విషయం మార్చాను.

''ప్రతి నగరానికీ ఒక స్వరూపం ఉంటుంది; ఒక స్వభావం ఉంటుంది. దాన్ని మనం ముందుగా తెలుసుకొని మసలాలి. మన వ్యక్తిత్వంతో ఆ స్వభావంలో నవ్యత సాధించే ప్రయోగం చేయాలి...తినబోతూ కూరాకు రుచిని అడగడమెందుకు?''

''ముందు ఆ కూరాకేమిటో కాస్త పరిచయం చేయండి.''

''వరంగల్ ఒక మిత్రమండలి. అనాదిగా ఆంధ్రదేశంలో రాజకీయంగా, మతపరంగా, సామాజిక సాంస్కృతి సాహిత్య కళాపరంగా ఎన్ని మార్పులూ, ఎన్ని పరిణామాలూ, ఎన్ని సంస్కరణలూ, ఎన్ని ఉద్యమాలూ వచ్చాయో అన్నింటి పాదముద్రలూ ఓరుగల్లులో నేటికీ స్పష్టంగా కనపడతాయి. తెలుగుభాష మాట్లాడేవారందరూ రాజకీయంగా ఒక గొడుగు నీడలో ఉండాలన్న నేటి భాషా ప్రయుక్త రాష్ట్ర భావనకు అంకురార్పణం చేసిన కాకతీయుల ఆంధ్ర తేజానికి ఆటపట్టు ఓరుగల్లు. తెలుగు సాహిత్యాన్ని పాలించే పురాణాలు మూడేమూడు. అవి:పాల్కురికి సోమనాథుని బసవపురాణం. మారన మార్కండేయ పురాణం. బమ్మెర పోతన ఆంధ్రమహాభాగవతం..ఆ మూడు పురాణాలూ పుట్టిన పుణ్యభూమి వరంగల్. స్వాతంత్ర్యోద్యమకాలంలో 'వందేమాతరం' నినాదం వినిపించింది; నిజాం నిరంకుశ పాలనను వ్యతిరేకించిన విప్లవశంఖం పూరించిందీ కూడా వరంగల్లే...అది సజీవ ఆంధ్ర చరిత్రకం చైతన్య కేతనం.''

మావారు ఉద్యోగానికి పోతున్నట్లు లేదు. ఒక మహాచారిత్రక పుణ్యక్షేత్రంలో దీక్షావ్రతంతో జీవించటానికి పోతున్నట్లు కనిపించారు. కిటికీలోంచి ఆకాశంవైపు చూస్తున్నాం. చిన్ని మబ్బులు మా మనసుల్లోని ఆశల్లా గాలిలో గంతులు వేస్తున్నాయి.

★ ★ ★


కాజీపేట్ రైల్వే ప్లాట్‌ఫారం మీద దిగాం మేమిద్దరం. మా సూట్‌కేసుల్తో బెడ్డింగులతో. అందరూ గేట్ వైపు నడుస్తున్నారు. ఒక్కసారి మేం ఒంటరిగా ఫీలయ్యాం. కూలీని మాట్లాడుకొని సామాను ఎత్తించుకొని మేమూ గేట్ వైపు నడిచాం.

''నమస్కారం మాస్టారూ!'' అన్న పిలుపు మమ్మల్ని మరలా జనంలోనే ఉన్నామన్న స్పృహ కలిగించింది. ఆ పిలుపు ఇరివెంటి కృష్ణమూర్తిగారిది. మావారు ఆప్యాయంగా వారిని కౌగలించుకున్నారు. ఇద్దరూ కుశల ప్రశ్నలు నడుపుకున్నారు.

''సంతోషం..రండి..మన మిత్రమండలిని పరిచయం చేస్తాను''అంటూ కృష్ణమూర్తిగారు ముందుకు నడిచారు. ఎదురుగ్గా ముగ్గురు మిత్రులు త్రిమూర్తుల్లా చిరునవ్వులతో ఆహ్వానం పలుకుతున్నారు. అందులో పెద్దవారు సత్యనారాయణమూర్తిగారు. వారిని మిత్రమండలి అధ్యక్షులుగా, అన్నగారుగా పరిచయం చేశారు కృష్ణమూర్తిగారు. వారిపక్కనే వారి సతీమణి కమలమ్మగారు; మానవతకు, ఆప్యాయతకు మారురూపంలా నిలబడి

ఉంది. వారిని మాకు పరిచయం చేశారు. ఆమె స్నేహంతో నాపక్కకు వచ్చి నాచేయి పుచ్చుకొని తనవారితో కలుపుకుంటున్నట్లు తన పక్కన నిలువ బెట్టుకొంది. మిగిలిన ఇద్దరూ యంఆర్‌యస్, ఉపాధ్యాయ అని పరిచయం చేశారు కృష్ణమూర్తిగారు.

సత్యనారాయణమూర్తి గారు మైత్రికి మానవావతారం. వారి సతీమణి ప్రేమకు ప్రతిరూపం. కృష్ణమూర్తిగారు మనసున్న వాగ్మి; యంఆర్‌యస్ జీవితాన్ని ఆటగా చూచే మనస్వి. మనిషి మనసుతో బ్రతకాలంటూ చెప్పే కార్యవాది ఉపాధ్యాయ. వారు మాకోసం స్టేషనుకు వస్తారని మే మెప్పుడూ అనుకోలేదు. కృతజ్ఞతలతో మా హృదయాలు నిండిపోయాయి.



''మా పుణ్యం మీ రూపాలతో నాకు దర్శన మిస్తోంది''మా వారు ఆర్ద్రంగా ఆరంభించారు.

''మీరు కాళిదాసు నాటకాల్లోని డైలాగులు మాట్లాడుతున్నారు''మూర్తి గారు నోరారా నవ్వుతూ సమీక్షించారు. ఒక ఫిజిక్ ఆచార్యునికి ఉన్న ఆ సాహిత్య సంస్కారం మాకు ఆశ్చర్యం కలిగించింది.

''నాకు భగవంతుడు అన్నయ్యనూ వొదిననూ చూపించాడు''అని నేను సంతోషం ఆపుకోలేక అన్నాను.

''తెలుగు లెక్చరర్లే మాటకారు లనుకుంటున్నాం. వారి భార్యలు కూడా వారికి తీసిపోరని సుశీలగారు నిరూపించారు'' అంటూ కమలమ్మగారు గలగలా నవ్వేశారు.

''మన కళాశాల చరిత్రలో డ్యూటీలో జాయిన్ కావటానికి సకుటుంబంగా వచ్చిన ఉపన్యాసకులు వీరే ననుకుంటాను. ఇది మన మిత్రమండలి గుర్తించవలసిన అంశం'' యంఆర్‌యస్ ఛలోక్తి విసిరారు.

''తెలుగువారు ఎవరికంటే కూడా వెనుకబడలేదని మన మిత్రుడు ఋజువు చేసి చూపిస్తున్నాడు'' ఇరివెంటి వారు సమర్థించారు.

''మగవారు అధికారంలోకి వెళ్ళినా, అడవులకు వెళ్ళినా పెళ్లాలను వెంట బెట్టుకొని పోవటం మన రామాయణ భారతాల సంస్కృతి'' ఉపాధ్యాయ ఛలోక్తి విసిరారు.

''ఎప్పుడూ మగవాళ్లు మేం తీసుకువెళ్తామని తమంతట తాము ముందుకు వచ్చి పెళ్లాలను అడవులకు తీసుకుపోలేదు..వారి ఇళ్లల్లో మేమే వస్తామని బలవంతంగా భర్తల వెంట వెళ్లారు. ఉపాధ్యాయగారు మగవాళ్లను అంత వెనకేసుకొని రావలసిన పని లేదు'' అని కమలమ్మగారు గంభీరంగా అనేసింది.

అందరూ నవ్వేశారు వాళ్ల మమ్మల్ని ఎగతా చేస్తున్నారేమోనని మొద నే ననుకున్నాను. కాని మొదట పరిచయంతో ఆత్మీయంగా తమవారిగ భావించి చనువుగ మాట్లాడుకొనే చత రోక్తులని మాకు తరువా అర్థమయింది. మ సామాను ఒక జీపుల పెట్టించారు. మమ్మల్ని ఎక్కమన్నారు.

మావారు వెనక ముందూ చూస్తున్నారు.

''మీరు మా చేతుల్ చిక్కారు ఇక తప్పించ కోలేరు''అని ఉపాధ్యా యగారు మొగ మాటం ట్టేస్తున్నారు.

''మీరు ముంద బండెక్కండి అన్నీ మీ తెలుస్తాయి''అని కృష్ణ మూర్తిగారు ధైర్యం చెపుతున్నారు.


నేను కమలమ్మగా వైపు చూచాను. ఆమె కొంగు అడ్డంపెట్టుకొ నవ్వుతోంది. నేన తెల్లబోయాను. రాగిం గేమైనా చేస్తారా అ భయపడ్డాను. నా కళ్లల బెదురు గమనించిందామె.


'మేమిద్దరం ముంద సీట్లో కూర్చుంటాం. మీ మగధీరులందరూ వెన కూర్చోండి ''అంటూ నన్ను తన పక్కన ఫ్రంట్‌సీట్లో కూర్చోపెట్టుకుంది. నాక వేరే దిక్కుతోచక కూర్చున్నాను.

''మేమిద్దరం ఏదైనా హోటల్లో రెండుమూడు రోజులుండి. అద్దిల్లు దొరకంగానే అందులోకి మారిపోతాం''అంటున్నారు మావారు వెనక సీట్లో.

''మీరలా అనటం మా మిత్రమండలికే అవమానం'' అని యంఆర్‌యస్ వ్యాఖ్యానం. ''మీరు వస్తున్నట్లు రాసిరి

**నేనూ కమలమ్మగారూ ఇల్లంతా తిరిగి పరిచయం చేసుకున్నాం. మూడుగదులిల్లు. మధ్యగదిలో ఆమె నిలబడింది. అక్కడే వసతులను గురించి వివరించింది. ఆమె వెళ్లివస్తానంటోంది. వెంటనే నా బాగ్‌లో నుంచి కుంకుమ బరిణె తీసాను. ఆపిల్ పండొకటి తీశాను. ఆమెకు బొట్టుపెట్టి, పండు చేతులో పెట్టాను.**




మీ భార్యతో కలిసి వస్తున్నట్లు తెలిపితిరి; అద్దెయిల్లు కావాలని ఉత్తరంలో సూచిస్తిరి. అఫ్‌కోర్స్..అది మీరు కృష్ణమూర్తిగారికి రాసిన పరసనల్ లెటరే అనుకోండి. ఆయన మా మిత్రమండలి కన్వీనర్. దానిమీద మాకమిటీ ఇమ్మీడియెట్ యాక్షన్ తీసుకుంది. మీ అవసరాలకు అన్ని ఏర్పాటు చేసింది.'' యంఆర్‌యస్ మాట్లాడేస్తున్నారు. ఇంగ్లీషు లెక్చరరైనా తెలుగు సరదాగా మాట్లాడగలరు.

''మిత్రమండలి అంటే?'' మావారి ప్రశ్న.

''వరంగల్ కళాశాలలో ఉద్యోగం చేసేవారు మూడు రకాల మనషులు. ఈవూళ్లో పుట్టి పెరిగి ఈ కాలేజీలో పనిచేసే వారు. వారికి సామాన్యంగా ఏ సమస్యలుండవు. ఉస్మానియా విశ్వవిద్యాలయం అధికారుల ఆగ్రహానికి గురియై వరంగల్ కళాశాలలో శాపగ్రస్తులుగా పనిచేసే అధ్యాపకులు రెండోవర్గం వారు. వీరు పీడిత వర్గంగా పరిగణింపబడే బాధా సర్పదష్ట విద్యావేత్తలు. ఆ వర్గానికి మా మూర్తిగారు నాయకులు. ఇకపోతే ఈ కళాశాలలో టెంపరరీగా ఉద్యోగాల్లో నియమింపబడుతున్న యువ ఉపన్యాసకులు. వీరు ఉద్యోగాలలో స్థిరపడటానికి మూడేళ్లు పడుతుంది. ఇచ్చే జీతం పరిమితమైనా చేయవలసిన చాకిరీ అపరిమితం. ఈవర్గం జీవికకోసం పోరాడే శ్రామికవర్గం. వీరందరూ బాధల్లో మిత్రులే. తాము పడుతున్న బాధలను తాము మర్చిపోవటానికీ, కొత్తగా వచ్చే వారు ఆ బాధలతో క్రుంగిపోకుండా ఉండటానికీ, మిత్రమండలి స్థాపించుకున్నాం. మీరు కృష్ణమూర్తిగారికి రాసిన ఉత్తరం మా మండలికి ఒక సేవా కార్యక్రమం' యంఆర్‌యస్ కార్మిక నాయకుడుగా మాట్లాడుతున్నారు.

''మీరు కూడా మిత్రమండలిలో సభ్యులైపోయారు'' మూర్తిగారు అధ్యక్ష తీర్మానం చేశారు.

''మీరు కూడా మా మహిళా మిత్రమండలిలో సభ్యులైపోయారు''కమలమ్మగారు నా బుజం మీద చెయి వేసి చెప్పింది.

''మేం దేవతలున్న చోట దిగినట్లున్నాం''అని కృతజ్ఞతగా తెలుపుకున్నాను నేను.

జీపు హనుమకొండలోని కిషన్‌పురాలో ఒక యింటి ముందు ఆగింది. జీపు నుండి అందరం దిగాం. డ్రైవరు మా సామాను తెచ్చాడు. మమ్మల్ని మూడు గదుల ఖాళీ యింట్లో అడుగు పెట్టించారు.

''మీరు అనుమతిస్తారన్న నమ్మకంతో మీకు అందుబాటులో ఉన్న అద్దెలో ఈ యిల్లు కుదిరించి పెట్టాం. మీరంగీకరింపక తప్పదు'' ఉపాధ్యాయగారి ఆదేశం. ఆర్థికశాస్త్రవేత్తగా వారి నిర్ణయం అపరిహార్యం.

''హనుమకొండలో మేధావులుండే బస్తీలు ముఖ్యంగా రెండే. ఒకటి నక్కలగుట్ట; రెండు కిషన్‌పురా. మా అధ్యక్షులవారు, మహిళా శాఖ అధ్యక్షులవారు కిషన్‌పురాలోనే ఉంటారు. కాబట్టి మీకు కిషన్‌పురా కేటాయింపబడింది'' యంఆర్‌యస్ విశ్లేషణ.

''ఈ యిల్లు మీ సాహిత్య వ్యాసంగానికి ప్రశాంతంగా ఉంటుందనుకున్నాం''కృష్ణమూర్తిగారి యోగక్షేమం.

''ఇక్కడికి మా అన్నయ్య వొదినగారల యిల్లెంత దూరం?'' అని నేను ప్రశ్నించాను. వరుసలు కలిపిన నా చనువుకు వాళ్లందరి ముఖాలు వికసించాయి.

''నాలుగిళ్ల అవతల...అంతే''కృష్ణమూర్తిగారు.

''అయితే మీ నిర్ణయం మిత్రసమ్మతమే''నేను సాహసించి అన్నాను.

''మాస్టారేమీ మాట్లాడటం లేదేమిటి?'' మూర్తిగారి పలకరింపు.

''మాటలకంటె మీ చేష్టలు వేగంగా పరుగెత్తుకున్నాయి. అందుకని నేనేమీ మాట్లాడ లేకపోతున్నాను'' అని నమస్కరిన్నారు మావారు.

''మీరు మాట్లాడడానికి ఓపిక కావాలి. అదుగో టిఫిన్ క్యారియర్. ఇద్దరూ భోం చేయండి. మాస్టారు కాలేజీకి మాతోవస్తారు. సుశీలగారు కమలమ్మగారి కొలువులో రిపోర్ట్ చేస్తారు'' యంఆర్‌యస్ తీర్పు చెప్పారు. అందరూ కదిలారు.

నేనూ కమలమ్మగారూ ఇల్లంతా తిరిగి పరిచయం చేసుకున్నాం. మూడుగదులిల్లు. మధ్యగదిలో ఆమె నిలబడింది. అక్కడి వసతులను గురించి వివరించింది. ఆమె వెళ్లివస్తానంటోంది. వెంటనే నా బాగ్‌లో నుంచి కుంకుమ బరిణె తీసాను. ఆపిల్ పండొకటి తీశాను. ఆమెకు బొట్టుపెట్టి, పండు చేతులో పెట్టాను.

''మాయింటి పెద్దాడబడుచు మావొదిన ఎంతో మీరంత...ఇది మీ తమ్ముడి యిల్లు...నన్నూ మీలో ఒకదాన్నిగా చూచుకోండి..ఇప్పటికే ఎంతో ప్రేమ చూపారు..ఎప్పటికీ ఈ స్నేహం మాపట్ల ఉంచండి...''అని ఆమె చేతులు పట్టుకున్నాను.

ఆమె ముసిముసి నవ్వు నవ్వింది. మా అమ్మ, మా అత్తయ్య, మాపెదొద్దిన-ముగ్గురూ ఆ నవ్వులో తొంగి చూచారు.

ఆమె వెళ్లబోతూ రెండడుగులు ముందుకు వేసింది. అంతలో ఏదో జ్ఞాపకం వచ్చి వెనక్కు మళ్లింది...నాపక్కకు వచ్చింది...ఒక చేత్తో కౌగలించుకుంది.

''మనిద్దరం బంధువులం కాకపోవచ్చు...కాని, మన స్నేహం బాంధవ్యం కంటె గొప్పది...ఈ కలిసిన చేతులు మన మున్నంతకాలం కలిసే ఉంటాయి. నాకు మరో ఆత్మీయురాలు దొరికింది'' అంటూ గలగలా నవ్వే కమలమ్మ గారు కనుకొలకుల్లో నీరు నింపింది. ఆ ముత్యాలు ప్రతిఫలించేటట్లు మూగనవ్వుతో మూర్తిగారి వెంట సాగిపోయింది.

కళ్లముందు కల కదలాడుతుంటే చూస్తున్నట్లు కన్నార్పకుండా అలాగే మా అద్దె యింటి ముంగిట్లో బొమ్మల్లా నిలిచిపోయాం మేమిద్దరం.

★



## లాభం లేదు...!

తమిళ చిత్ర రంగంలో కుష్బూ తర్వాత ఆ స్థానాన్ని 'నగ్మా' ఆక్రమించుకుంది....! తమిళ చిత్రం 'మెట్టుకుడి'లో తన అందచందాలను, ఒంపు సొంపులను బాగా చూపించి ఆ చిత్రాన్ని పెద్దహిట్ చేసి కూర్చుంది...! ఈ చిత్రమే తెలుగులో 'బావొచ్చాడు'గా వచ్చింది..! నగ్మా ఇంతవరకూ ఏ చిత్రంలోనూ ఇలా ఎక్స్‌పోజ్ చెయ్యలేదట! 'ఇహ లాభం లేదనుకుందేమో...'!

-కృష్ణజీ